# నగరంలో పెరుగుతున్న చికెన్‌పాక్స్



-జ్వరంతోపాటు ఒంటిపై పొక్కులు, ఎర్రటి దద్దుర్లు
-రెండు నుంచి తొమ్మిదేళ్ల పిల్లల్లో ఎక్కువగా కనిపిస్తున్న అంటువ్యాధి
-పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**

నగరంలో చికెన్ పాక్స్ కేసులు పెరుగుతున్నాయి. దీన్ని ఆటలమ్మ అని కూడా అంటారు. అటలాడే వయసులో చిన్నారుల్లో కనిపిస్తుంది. కేవలం చిన్నపిల్లలోనే కాదు అప్పుడప్పుడు పెద్దవారికి, గర్భవతులకు వస్తుంది. చికెన్‌పాక్స్ ఇప్పుడు సాధారణ జలుబు, ఫ్లూ లాగే ఎక్కువగా కనిపిస్తోంది. అందునా పెద్దలతో పోలిస్తే పిల్లల్లో మరీ ఎక్కువ ఇది రెండు నుంచి తొమ్మిదేళ్ల పిల్లల్లో ఎక్కువగా కనిపిస్తుంటుంది. అంటువ్యాధులలో చికెన్‌పాక్స్ చాలా సాధారణంగా కనిపించే వైరస్. వారిసెల్లా జోస్టర్ అనే వైరస్ వల్ల ఇది వస్తుంది. మొదట ఒకసారి వచ్చి ఉన్నా. లేదా దీని కోసం వ్యాక్సిన్ తీసుకొని ఉన్నా మళ్లీ మరోసారి రావడం చాలా తక్కువ. కానీ ఇంతవరకూ ఎప్పుడూ చికెన్ పాక్స్‌కు గురికాని వారిలో ఇది కనిస్తుంది. చికెన్ పాక్స్ ఒకరి నుంచి మరొకరికి నేరుగా వ్యాపిస్తుంటుంది. ఇది వచ్చినవారి ఒంటిపై పొక్కులు, దద్దుర్ల వంటివి కనిపిస్తాయి. ఇది సోకిన వారు దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు గాలి, తుప్పర్ల ద్వారా ఇది ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది. మనలో వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్నప్పుడు ఇది చాలా ఇబ్బంది పెడుతుంది. తగ్గడమూ ఒకింత కష్టమవుతుంది. ఒంటిమీద వచ్చే ఈ దద్దుర్ల వంటివి దశల వారీగా వస్తున్నట్లు కనిపిస్తాయి. మొదట వచ్చిన ఎర్రటి దద్దుర్లు ఒకటి నుంచి రెండు రోజుల్లో దగ్గుతాయి. ఆ తర్వాత వచ్చిన దద్దుర్లు మెల్లగా తగ్గడం మొదలై అవి ఎండిపోతూ ఉంటాయి. ఐదు నుంచి ఏడు రోజుల పాటు ప్రతిరోజూ ఇలా కొత్త కొత్త దద్దుర్లు కనిపిస్తూనే ఉంటాయి. పదిరోజుల్లో ఇవన్నీ పూర్తిగా మానుబట్టాక మాత్రమే పెద్దలు కూడా కార్యాలయాలకు, బయటకు వెళ్లాలి. దద్దుర్లనూ వాటి తీరును చూడగానే డాక్టర్లు, వాటిని గుర్తించి చికెన్ పాక్స్‌ను నిర్ధారణ చేస్తారు. అవసరమైతేనే ల్యాబ్ టెస్ట్ ద్వారా నిర్ధారణ చేయాల్సి వస్తుంది. దానిమానాన దాన్ని వలిసేసినా చికెన్‌పాక్స్ వచ్చి ఆ తర్వాత తనంతట తానే తగ్గిపోతుంది. అయితే కేవలం వ్యాధి కలిగించే బాధ నుంచి ఆ దద్దుర్ల దురద నుంచి ఉపశమనం కలిగించడానికి వ్యాధి కలిగించే బాధ నుంచి తర్వాత మరికొన్ని కాంప్లికేషన్లు రాకుండా ఉండటానికి వ్యాధి తీవ్రతను తగ్గించడానికి డాక్టర్లు మందులను సూచిస్తారు. అయితే కొన్నిసార్లు తీవ్ర దుష్ప్రభావాలకు దారితీస్తుంది. దీనివల్ల వచ్చే అనర్థాలలో ముఖ్యమైనది పెద్దల్లో కనిపించే నిమోనియా, చికెన్‌పాక్స్ వల్ల వచ్చే ఈ దుష్ప్రభావాన్ని వారిసెల్లా నిమోనియా అంటారు. చికెన్‌పార్స్ నివారించే వ్యాక్సిన్ అన్ని చోట్లా లభ్యమవుతోంది. దీన్ని రెండు డోసులలో ఇస్తారు. పిల్లలకు దీన్ని 12-18 నెలల వయసులో మొదటి మోతాదు ఇస్తారు. అలాగే 4-6 ఏళ్ల వయసులో ఉన్నప్పుడు రెండో డోస్ ఇస్తారు. ఈ వ్యాక్సిన్ తీసుకోని వారు గతంలో చికిఎన్‌పాక్స్ రాని వారు..ఇది సోకినవారిని నుంచి దూరంగా ఉండాలి.

### లక్షణాలు ఎలా ఉంటాయి?..

-ఇది సోకిన వారిలో కొన్ని నీటిపొక్కుల వంటివి, మరికొంత ర్యాష్ వంటిది ఒంటి మీద కనిపిస్తుంది. తలనొప్పి, జ్వరంతో ఆకలి తగ్గుతుంది.
-దగ్గు గొంతు బొంగురుపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. తొలుత జ్వరంతో మొదలై ఆ తర్వాత తల నుంచి ప్రారంభించి కింది వైపునకు ఈ దద్దుర్లు వస్తూ పెరుగుతూ పోతుంటాయి.
-ర్యాష్ కనిపించిన తర్వాత నాలుగు ఐదు రోజుల తర్వాత నుంచి తమ నుంచి మరొకరికి వ్యాపించవచ్చు. ఈ ర్యాష్‌లో కాస్తంత దురదగా కూడా ఉండవచ్చు. ఇది వచ్చిన పిల్లలు స్కూల్‌కు వెళ్లకుండా చూసుకోవాలి. పెద్దలైతే బయటకు వెళ్లకుండా, ఇతరులకు దూరంగా ఉండాలి.

### రోగి విషయంలో పాటించాల్సి న జాగ్రత్తలేమిటీ?..

-రోగికి నిత్యం తగినంత ద్రవాహారం ఇస్తూ డీహైడ్రేట్ కాకుండా చూసుకోవాల్సి ఉంటుంది.
-ఉప్పు, మసాలాలు వీలైనంత తక్కువగా ఉండే ఆహారాన్ని ఇవ్వడం మంచిది. ఆహారంలో ఎలాంటి పథ్యాలు పాటించాల్సి న అవసరం లేదు.
-రోగి అన్నం నమలలేకపోతుంటే, దాన్ని ద్రవరూపంలోకి మార్చి ఇవ్వడం మేలు.



# హైదరాబాద్ వార్త

## పుస్తకాల పండుగకు పోటెత్తుతున్న పుస్తక ప్రియులు

-ఆకర్షిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు, నోరూరిస్తున్న వంటకాలు





**ముషీరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** తెలంగాణ కళాభారతి (ఎన్టీఆర్ స్టేడియం)లో కొనసాగుతున్న పుస్తకాల పండుగకు పుస్తక ప్రియులు పోటెత్తుతున్నారు. ఈనెల 9వ తేదీ అంగరంగ వైభవంగా ప్రారంభమయిన 36వ హైదరాబాద్ జాతీయ పుస్తక ప్రదర్శనకు సందర్శకులు విశేషంగా తరలివస్తున్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు ఎండలు తీవ్ర మవుతున్నప్పటికీ పుస్తకాభిమానులు ఏ మాత్రం లెక్కచేయకుండా టిక్కెట్ల కోసం బారులు తీరటం విశేషం. పెద్దలు, చిన్నలు, వృద్ధులు అన్ని వయసుల వారికి, అన్ని వర్గాల వారికి వారి అభిరుచికి తగిన పుస్తకాలు ఇక్కడ లభిస్తూ ఉండటంతో సమయం కూడా తెలియని రీతిలో పుస్తకాభిమానులు పుస్తక ప్రపంచంలో మైమరిచిపోతున్నారు. ఒక వైపు చిన్న పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు, లక్షలాది పుస్తక దొంతరుల విజ్ఞాన భాండాగారాలు, మరోవైపు అలసి, సొలసిన వారికోసం నోరూరిస్తూ వివిధ రకాల వంటకాలు. ఇంతే కాకుండా ప్రాంగణం మధ్యలో అమరుల స్థూపం, పక్కనే గద్దరే సజీవంగా పాట పాడుతున్నాడా అనిపించే విధంగా గద్దర్ నిలువెత్తు చిత్రం సందర్శకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి.

**శతసమీర పుస్తకావిష్కరణ:** ప్రముఖ కవి డాక్టర్ నలుబోల విజయ్‌కుమార్ రచించిన శతసమీర కవితా సంపుటి గద్దర్ ప్రాంగణంలోని రవ్వా శ్రీహరి వేదికపై సోమవారం సాయంత్రం ఆవిష్కరించారు. కవి యాకుబ్ అధ్యక్షతన జరిగిన ఈ ఆవిష్కరణ సభకు సీనియర్ జర్నలిస్ట్ మురళీ కృష్ణ, టి.రమేష్ రాజు, సినీ దర్శకులు రమేష్‌రాజు, బుక్ ఫెయిర్ అధ్యక్షులు జూలూరు గౌరీ శంకర్ ముఖ్య అతిథులుగా హాజరై కథా సంపుటిని ఆవిష్కరించారు.

దళిత, బహుజన సాహిత్యం దశ-దిశ: సోమవారం సాయంత్రం బుక్‌ఫెయిర్‌లోని రవ్వా శ్రీహరి వేదికపై దళిత, బహుజన సాహిత్యం దశ-దిశ సదస్సు నిర్వహించారు. డాక్టర్ కోయి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ప్రధాన వక్తగా సీనియర్ జర్నలిస్ట్ సతీష్ చందర్ పాల్గొనగా, ఆత్మీయ అతిథులుగా జూలూరు గౌరీశంకర్, ఆచార్య సూర్యాధనంజయ్, స్కైబాబా, జిలకర శ్రీనివాస్ పాల్గొన్నారు.

## హిమాచల్‌లో పారాగ్లైడింగ్ చేస్తూ నగర టూరిస్ట్ మృతి

**హైదరాబాద్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

హిమాచల్ ప్రదేశ్‌లో హైదరాబాద్‌కు చెందిన ఓ మహిళా పర్యాటకురాలు పారాగ్లైడింగ్ ప్రమాదంలో మృతిచెందింది. 26ఏళ్ల యువతి పారాచూట్‌తో గాల్లో ఎగురుతుండగా సెఫ్టీబెల్ట్ ఊడిపోయి ఒక్కసారిగా కిందపడిపోవడంతో ప్రాణాలు కోల్పోయింది. పారాగ్లైడింగ్ సమయంలో పైలట్ టూరిస్ట్ సేఫ్టీ బెల్ట్‌ను సరిగ్గా అమర్చక పోవడంతో ఈ ప్రమాదం జరిగిందని..దీంతో చాలా ఎత్తు నుంచి కిందపడి యువతి మృతిచెందిందని పోలీసులు తెలిపారు. ఈ ఘటన కారణమైన పైలట్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ప్రమాదం జరిగినప్పుడు వాతావరణం బాగానే ఉందని..సైట్, పరికరాలు అన్నీ సరిగ్గానే ఉన్నాయని. మానవ తప్పిదం కారణంగా ఈ ప్రమాదం జరిగిందని కులూ టూరిజం అధికారులు చెబుతున్నారు. కులూ ప్రాంతీయ ఆస్పత్రిలో యువతి మృతదేహం పోస్టుమార్టమ్ నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు

## ఐటి కారిడార్‌లో రోడ్డు ప్రమాదం..యువకుడు మృతి



ప్రమాదంలో మృతిచెందిన ఫకీర్ సాబేర్(ఫైల్‌ఫోటో)

**గచ్చిబౌలి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

ఐటి కారిడార్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్రవాహనం మీద వెళ్తున్న యువకుడు మృతి చెందాడు. రహదారిపై డస్ట్ క్లీన్ చేస్తున్న జీహెచ్ఎంసీ వాహనాన్ని ద్విచక్రవాహనం మీద వెళ్తున్న యువకులు వెనుక నుంచి ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... మహారాష్ట్ర పరిధిలోని నాందేడ్‌కు చెందిన బెంబుకర్ ఫకీర్‌సాబ్ ఇస్మాయిల్ నగరానికి వలస వచ్చి గౌలిదొడ్డి జర్నలిస్టు కాలనీలో నివాసం ఉంటూ రోజుకూలీ చేస్తు కుటుంబాన్ని పోషిస్తున్నాడు. రోజు మాదిరిగానే సోమవారం ఉదయం ఇస్మాయిల్ పనికి వెళ్లగా అతని కుమారుడు ఫకీర్ సాబేర్(22) ఇంట్లో ఉన్నాడు. ఉదయం 8 గంటల ప్రాంతంలో సాబేర్ అతని స్నేహితుడు సాయిలు బజాజ్ డిస్కవర్ (ఎపి28 ఎటి3644) బైక్ మీద గౌలిదొడ్డి నుంచి విప్రో సర్కిల్ వైపు బయలుదేరారు. మార్గమధ్యలో క్యాసిటీ వద్ద రహదారి మీద చెత్త క్లీన్ చేస్తున్న జీహెచ్ఎంసీ వాహనాన్ని అతివేగంతో వచ్చిన సాబేర్ ద్విచక్రవాహనంతో ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో వాహనం నడుపుతున్న సాబేర్ చాతి, ఇతర శరీర భాగాల మీద తీవ్ర గాయాలయ్యాయి. వెనుక కూర్చున్న సాయికి సైతం గాయాలయ్యాయి. దీంతో స్థానికులు వెంటనే డయల్ 100కు ఫక్షన్ చేయగా స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. కాగా అప్పటికే సాబేర్ మృతిచెందినట్లు డాక్టర్లు దృవీకరించారు. దీంతో సమాచారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు సాబేర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి కేసు నమెదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## నిర్భంధించిన ఒంటెల గుట్టు రట్టు

### - 11 ఒంటెలు స్వాధీనం



సయ్యద్ అలీగూడలో అక్రమంగా నిర్భందించిన ఒంటెలు.

**మెహిదీపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :**

నిర్భంధించిన ఒంటెల గుట్టు రట్టయింది. అక్రమంగా తీసుకొచ్చిన ఒంటెలను వధించడానికి చేసిన ప్రయత్నాలను అడ్డుకున్నారు ఆసీఫ్‌నగర్ పోలీసులు. ఇన్‌స్పెక్టర్ జి. వెంకటేశ్వర్లు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆసీఫ్‌నగర్ డివిజన్ సయ్యద్ అలీగూడలోని ఓ షెడ్డులో అక్రమంగా ఒంటెలను తీసుకొచ్చి బంధించారని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఎస్సై హైమా తమ సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకోగా షెడ్డులో 11 ఒంటెలు ఉన్నాయన్నారు. వాటిని పరిశీలించగా అవి బక్కగా ఉండడంతో పాటు వాటికి గడ్డికూడా వేయడం లేదన్నారు. వెంటనే వాటిని స్వాదీనం చేసుకొని వెటర్నరీ అధికారులకు అప్పగించామన్నారు. ఆసీఫ్‌నగర్ సయ్యద్ అలీగూడకు చెందిన మహ్మద్ అల్తాఫ్, మహ్మద్ అశ్వాక్, మహ్మద్ అజీ, నాంపల్లికి చెందిన షేక్ ఫకూరుద్దీన్‌లు ఒంటెలను అక్రమంగా నిర్భందించడం జరిగిందని గుర్తించి అరెస్టు చేయడం జరిగింది.

## ప్రజా సమస్యలు తెలుసుకున్న కమిషనర్ రోనాల్డ్ రోస్



రహ్మత్‌నగర్‌లో ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటున్న జిహెచ్‌ఎమ్‌సి కమిషనర్ రోనాల్డ్ రోస్.

**యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :**

జూబ్లిహిల్స్ నియోజకవర్గం పరిధిలోని రహ్మత్‌నగర్, బోరబండ ప్రాంతంలో జిహెచ్‌ఎమ్‌సి కమీషనర్ రోనాల్డ్ రోస్ సోమవారం సందర్శించడం జరిగింది. డివిజన్‌ల పరిధిలో చేపట్టాల్సి న అభివృద్ధి కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. దశాబ్దాల కాలం పరిధి నుంచి రహ్మత్‌నగర్ వాసులు ఇబ్బంది పడుతున్న రోడ్డు వెడల్పు పనులకు శ్రీకారం చుట్టాల్సి ందిగా కమీషనర్ జోనల్ కమీషనర్‌కు ఆదేశాల ఇవ్వడం జరిగింది. అదేవిధంగా రహ్మత్‌నగర్ నుంచి కార్మిక నగర్ మీదుగా ఎస్‌పిఆర్ హిల్స్ సున్నం చెరువు మీదుగా హైటెక్ సీటీకి వెళ్ళే రహదారికి భవిష్యత్తులో రోడ్డు చేపట్టేందుకు సర్వే నిర్వహించాలని కమీషనర్ ఆదేశించారు. ఈకార్యక్రమంలో డిసి సేవాలాల్ నాయక్, యియి రాజ్‌కుమార్, రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి, ఎక్బాల్, పాల్గొన్నారు.

## బిజెపి హయాంలోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి

### -కేంద్ర సహాయ మంత్రి భగవంత్ ఖుబా



కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర సహాయ మంత్రి భగవంత్ ఖుబా

**చార్మినార్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**

కే ంద్రంలోని బిజెపి ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నదని కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ సహాయ మంత్రి భగవంత్ ఖుబా అన్నారు. హైదరాబాద్ పాతబస్తీ బార్కస్‌లోని సిఆర్‌పిఎఫ్ గ్రూప్ సెంటర్‌లో సోమవారం జరిగిన రోజ్‌గార్ మేళా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బిజెపి హయాంలోనే దేశం అన్ని రంగాలలోను ఎంతగానో అభివృద్ధి సాధిస్తున్నదని తెలిపారు. దేశంలోని పది లక్షల యువతకు కేంద్ర ప్రభుత్వ వివిధ శాఖలలో ఉద్యోగ ఉపాది అవకాశాలు ప్రభుత్వం కల్పించిందని ఎంఎస్ఎంఈ ప్రోత్సహం ద్వారా వీధి వ్యాపారులకు తగిన రుణ సహాయం అందించి వ్యాపారులను ఆదుకోవటం జరిగిందని ఆయన తెలియజేశారు. మన దేశ ఆర్థిక వ్యవస్థ జీడిపి ప్రపంచ స్థాయి దేశాలతో పోటీ పడి పడుతున్నదని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సిఆర్‌పిఎఫ్ గ్రూఫ్ సెంటర్ డిఐజీ ఉదయ్ భాస్కర్, దక్షిణ మండల మెడికల్ విభాగం ఐజిపి డాక్టర్. లింగరాజుతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



గోపాల్‌కు చెక్కును అందజేస్తున్న జి.కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:**

బర్కత్‌పురలోని భూమన్నగల్లికి చెందిన గోపాల్ ఆరోగ్య అవసరాలకు సిఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన ఒక లక్షా 20 వేల రూపాయల చెక్కును సోమవారం నాడిక్కడ కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమారమేష్‌యాదవ్, బిజెపి ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ సభను విజయవంతం చేయాలని : ఎమ్మెల్యేలు



సమావేశంలో పాల్గొన్న తలసాని శ్రీనివాస్ యాదవ్

**కంటోన్మెంట్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:**

నల్గొండలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభకు పార్టీ నాయకులు కార్యాకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోనితన నివాసం వద్ద బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యాకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సంర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణా జలాల పరిరక్షణ, కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రానికి అప్పగించడాన్ని వ్యతిరేకంగా ఈ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 13న ఉదయం 9గంటలకు మారేడ్‌పల్లిలోని మున్సిపల్ గ్రౌండ్‌కు చేరుకోవాలని నాయకులకు, కార్యాకర్తలకు సూచించారు. అక్కడి నుంచి నల్గొండకు ర్యాలీగా బయలుదేరనున్నట్లు తెలిపారు. ఈ కార్యాక్రమంలో కార్పొరేటర్‌లు హేమలత, మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, అత్తిలి మల్లికార్జున్ గౌడ్, లలితా, తలసాని సాయికిరణ్ యాదవ్, బాల్‌రెడ్డి, హన్మంతరావు, పవన్‌కుమార్ గౌడ్, వెంకటేషన్ రాజు, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, తలసాని మహేష్ యాదవ్, ధర్మేంద్ర యాదవ్, స్కైలాబ్ యాదవ్, అశోక్‌యాదవ్, శ్రీహరి, సంతోష్, కిషోర్, మహేష్, ఆరీఫ్, శ్రీకాంత్‌రెడ్డి, రామ్ నివాస్ బన్సాలీ తదితరులు పాల్గొన్నారు.



సీతాఫల్‌మండి కార్యాలయంలో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

### నల్గొండ సభకు పెద్దయెత్తున తరలిరావాలి: పద్మారావు గౌడ్

**సికింద్రాబాద్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ నాయకత్వం కృష్ణా నదీ జలాల సమస్యపై మంగళవారం నిర్వహిస్తున్న చలో నల్గొండ కార్యాక్రమాన్ని జయప్రదం చేయాలని సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ పిలుపునిచ్చారు. చలో నల్గొండ కార్యాక్రమం ఏర్పాట్లు, జన సమీకరణ తదితర అంశాలపై ఆయన సోమవారం సీతాఫల్‌మండిలోని క్యాంపు కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి అడ్డగుట్ట, సీతాఫల్‌మండి, మెట్టుగూడ, తార్నాక, బౌద్ధనగర్ డివిజన్‌లకు చెందిన కార్పొరేటర్‌లు పెద్ద సంఖ్యలో కార్యాకర్తలను నల్గొండ సభకు తరలించాలని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా సూచించారు. తాము మాత్రమే తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించగలుగుతామని అన్నారు.

## ఘనంగా కొనసాగతున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలు

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:**

ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని శ్రీశృంగేరి జగద్గురు మహాసంస్థానము శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం నేత్రపర్వంగా 108 కలశములతో ఏకదళ ఫలరషాలతో ఉత్సవమూర్తులకు అభిషేక మహోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఆలయం ధర్మాధికారి కళావిఎస్.జనార్ధనమూర్తి, సీఈవో, అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ విఆర్ గౌరీశంకర్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఉత్సవాల్లో భాగంగా ప్రారంభమైన ఈ ఉత్సవాలు ఈ నెల 15వ తేదీ వరకు జరుగుతాయి. ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమైన కార్యక్రమాలు వరుసగా విష్ణుసహస్రనామ పారాయణాలు, స్వామివారికి అర్చన అనంతరం బాలభోగం, నివేదన అనంతరం మంగళనీరాజనం, మంత్రపుష్పం భక్తులకు తీర్థప్రసాత వితరణ జరిగింది. నీరాజనం, మంత్రపుష్పం, తీర్థప్రసాదగోష్ఠి, నిత్యహోమం, 108 కలశములతో ఏకదళ ఫలరషాలతో ఉత్సవమూర్తులకు అభిషేకం, నివేదన, మంత్రపుష్పం శాస్త్రోక్తంగా నిర్వహించారు. కాగా 13న ఉదయం 6గంటలకు సుప్రభాతం, విష్ణుసహస్ర నామ స్తోత్ర పారాయణాలు, నిత్యహోమం, బలిహరణ, శ్రీవార్ల శాంతి కల్యాణం ఉంటుంది, కల్యాణం అనంతరం అన్నసమారాధన ఉంటుందని వివరించారు ఈ సందర్భంగా సాయంత్రం సంగీత కార్యక్రమం, విష్ణుసహస్రనామ స్తోత్ర పారాయణం, నిత్యహోమం, బలిహరణ అనంతరం శ్రీవార్ల గరుడోత్సవం ఉంటుంది.



హోమాది కార్యక్రమాలను నిర్వహించిన దృశ్యం

## పోగొట్టుకున్న బంగారం, నగదు బ్యాగును అప్పగించిన పోలీసులు

### -అభినందించి రివార్డులు అందజేసిన కమిషనర్ సుధీర్ బాబు



బాలాపూర్ పోలీసులను అభినందించి రివార్డులు అందజేసిన రాచకొండ కమీషనర్ సుధీర్ బాబు

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:**

ఓ వ్యక్తి తన సోదరి వివాహం నిమిత్తం ఫంక్షన్ హాల్‌కు బంగారం, నగదు, పట్టు చీరలు ఉన్న బ్యాగును తీసుకొస్తున్న క్రమంలో దానిని క్యాబ్‌లో మరిచిపోయి దిక్కుతోచని స్థితిలో ఉండగా అప్రమత్తతతో వ్యవహరించిన బాలాపూర్ పోలీసులు క్యాబ్ డ్రైవర్ నుండి వాటిని రికవరీ చేసి అప్పగించారు. ఈ నేపథ్యంలో పోలీసుల పని తీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన రాచకొండ పోలీస్ కమీషనర్ వారిని అభినందించి రివార్డులు అందజేశారు. వివరాల్లోకి వెళ్తే.. పంజగుట్ట ప్రాంతానికి చెందిన సతీష్ అనే వ్యక్తి బాలాపూర్‌లోని బాలా గార్డెన్స్‌లో జరుగుతున్న తన సోదరి వివాహం కోసం మూడున్నర తులాల బంగారు ఆభరణాలను, విలువైన పట్టు చీరలను, రూ.50 వేల నగదును బ్యాగులో పెట్టుకొని క్యాబ్‌లో వచ్చాడు. అయితే కారు దిగిన తర్వాత వాటిని మరిచిపోయాడు. ఈ విషయాన్ని పెట్రోలింగ్ చేస్తున్న బాలాపూర్ మోబైల్ సిబ్బంది దృష్టికి తేగా స్పందించిన పోలీసులు ఇన్స్‌పెక్టర్ వెంకట్‌రెడ్డి ఆదేశాల మేరకు క్యాబ్‌ను గుర్తించి సదరు డ్రైవర్ నుండి బంగారం, పట్టు చీరలు, నగదు ఉన్న బ్యాగును స్వాధీనం చేసుకొని బాధితునికి అప్పగించారు. ఈ నేపథ్యంలో బాధితునికి సత్వర న్యాయం చేసినందుకు గాను రాచకొండ కమీషనర్ సుధీర్ బాబు బాలాపూర్ ఇన్స్‌పెక్టర్ వెంకట్‌రెడ్డి, పోలీసు సిబ్బంది సురేంద్రకుమార్, రవీందర్, రవీందర్, ప్రవీణ్‌లను అభినందించి రివార్డులు అందజేశారు.

## ప్రశాంతంగా దక్షిణమధ్య రైల్వే క్రెడిట్ కో ఆపరేటీవ్ ఎన్నికలు

**కంటోన్మెంట్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే క్రెడిట్ కో ఆపరేటీవ్ సొసైటీ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ ఎన్నికలు సికింద్రాబాద్ సీసీఎస్ ఆఫీస్‌లో ప్రశాంతంగా ముగిశాయి. మజ్దూర్ యూనియన్ నుండి ప్రెసిడెంట్‌గా చిలుకు స్వమి, వైస్ ప్రెసిడెంట్‌గా రాంమోహన్ ఎంప్లాయిస్ సంఘ్ నుండి ప్రెసిడెంట్‌గా కె.శ్రీనివాస్‌రావు, వైస్ ప్రెసిడెంట్‌గా శ్రీధర్‌లు పోటీ పడ్డారు. మొత్తం 21 మంది డైరెక్టర్లు ఓటింగ్‌లో పాల్గొనగా మజ్దూర్ యూనియన్ బలపర్చిన ప్రెసిడెంట్ అభ్యర్థి చిలుకు స్వామి 12 ఓట్లు, వైస్ ప్రెసిడెంట్ అభ్యర్థి రాంమోహన్‌కు 12 ఓట్లు వచ్చాయని ఎన్నికల అధికారి వెంకటరెడ్డి తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ఉపాధ్యక్షులు సీసీఎస్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యాక్రమంలో ఉదయభాస్కర్, సరోజిని రెడ్డి, మురళిధర్, రవీందర్, ఖాజాబాల, నర్సింహ్మా రెడ్డి, మణికుమార్, లీలా, వరప్రసాద్, యుగంధర్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, రాజేందర్, అంజియాదవ్, కుమార్, స్వామి, వినయ్ పాల్గొన్నారు.

## ప్రతిభావంతులను హానరరీ డాక్టరేట్లతో ప్రోత్సహించడం సబబు

**-కేంద్ర మాజీమంత్రి సముద్రాల వేణుగోపాలాచారి**



హానరరీ డాక్టరేట్ గ్రహీతలతో వేణుగోపాలాచారి, విల్సన్, ఇందిర తదితర అతిథులు

**రవీంద్రభారతి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో ఆలూరి కల్చరల్ సోషల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో హరివిల్లు కవితా సంపుటి ఆవిష్కరణ, పలు సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ గత దశాబ్దకాలంగా సాహితీ, కళా, సామాజిక సేవారంగాల్లో విశేష సేవలందిస్తున్న ప్రతిభావంతులను హానరరీ డాక్టరేట్‌లతో సత్కరించడం మంచి సంస్కారమని, ఎంతో సబబుగా ఉందని నిర్వాహకులను అభినందిస్తూ కేంద్ర మాజీమంత్రి డా. సముద్రాల వేణుగోపాలాచారి అన్నారు. సంస్థ అధ్యక్షుడు ఆలూరి విల్సన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డా. సముద్రాల వేణుగోపాలాచారి, విశిష్ట అతిథులుగా డా. ఎన్.ఇందిర, మాణిక్‌తేజ తదితరులతో కలిసి హరివిల్లు కవితా సంపుటిని ఆవిష్కరించిన అనంతరం సాహితీ, కళా, సామాజిక సేవారంగాల్లో విశేష సేవలందిస్తున్న ప్రతిభావంతులైన పలువురు ప్రముఖులను ఘనంగా సత్కరించి ప్రతిష్టాత్మక హానరరీ డాక్టరేట్లను ప్రదానంచేసి ముమ్ముందు వారి వారి రంగాలల్లో మరింత విశేష అవిరళ కృషిచేయాలని సూచించి ఎంతగానో అభినందించారు.

## పేదలకు ఆపన్న హస్తంలా ముఖ్యమంత్రి సహాయనిధి

**కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఆపన్న హస్తంలా పని చేస్తుంది శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్‌గౌడ్ పేర్కొన్నారు. కూకట్‌పల్లి డివిజన హనుమాన్ నగర్ వాస్తవ్యులు జి.శ్రీనివాస్ రెడ్డి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సంప్రదించి కాంగ్రెస్ నేతల సూచన మేరకు దరఖాస్తు చేసుకున్నారు. అయితే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన లక్షల ఇరవై ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన మంజూరి పత్రాలను కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావుల ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. అనంతరం జగదీష్‌గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమ ంత్రి సహాయనిధి ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తంలా పనిచేస్తూ అభాగ్యులకు అండగా నిలుస్తూ వస్తోందన్నారు. పేద ప్రజలు ప్రభుత్వ పథకాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, బస్తీ వాసులు పాల్గొన్నారు.

## పద్మవిభూషణ్ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడికి శుభాకాంక్షలు తెలిపిన బండి రమేష్



వెంకయ్యనాయుడుకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న రమేష్

**కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**

పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడికి కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే బండి రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. గచ్చిబౌలిలోని అన్వేయ కన్వెన్షన్‌లో సోమవారం జరిగిన సత్కార కార్యక్రమంలో బండి రమేష్ పాల్గొని పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పద్మవిభూషణ్ పురస్కారం అందజేసి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చింది అన్నారు. జాతీయ స్థాయి రాజకీయ సీనియర్ నేత, అత్యున్నతమైన దేశ మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు దేశానికి చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు.

## ఆందోళనకారులను అరెస్టు చేసిన పోలీసులు

**అఫ్జల్‌గంజ్,ఫిబ్రవరి 12ప్రభాతవార్త:** విదేశీ విష సంస్కృతిన్ని వ్యతిరేకించాలని భజరంగ్‌సేనా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న నిరసన వ్యక్తం చేశారు.ఈనెల 14వ తేదీన ప్రేమికుల(వాలెంటైన్స్)డే నిరసిస్తూ సోమవారం ఎంజె మార్కెట్ చౌరస్తా వద్ద భజరంగ్‌సేనా ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు.ఈమేరకు అఫ్జల్‌గంజ్ పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు.మధ్యాహ్నం 12 గంటలకు సొంత పూచికత్తుపైవిడుదల చేశారు.ఈసందర్భంగా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త మాట్లాడుతూ భారతీయ సంస్కృతి,సంప్రదాయాలను పరిరక్షిస్తూభారతీయవిలువల గురించి నేటి యువత తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈకార్యక్రమంలో సేనా ప్రధాన కార్యదర్శి సూర్యశుక్లా,మనోజ్ మొగిద్ది ,సునీల్ అగర్వాల్,చంచల్‌సుగంధ్,అచార్య ప్రమోద్‌శాస్త్రి పాల్గొన్నారు.

## ప్రైవేటు హాస్టల్‌లో ఉంటున్న డాక్టర్ అదృశ్యం

**గచ్చిబౌలి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**



అదృశ్యమైన డాక్టర్ శిరిషారెడ్డి(ఫైల్‌ఫోటో)

ప్రైవేటు హాస్టల్‌లో నివాసం ఉంటున్న ఓ డాక్టర్ అదృశ్యమైన సంఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కడప జిల్లాకు చెందిన డాక్టర్ కె.శిరిషారెడ్డి(25) నగరానికి వచ్చి గచ్చిబౌలిలోని ఓ ప్రైవేటు హాస్టల్‌లో నివాసం ఉంటుంది. గతకొంత కాలం క్రితం వరకు ఓ కార్పొరేట్ ఆసుపత్రిలో శిరిషారెడ్డి జనరల్ ఫిజిషియన్‌గా పనిచేసింది. కాగా ఆదివారం రాత్రి 8.30గంటల సమయంలో తన స్నేహితుడు సాయికి ఫోన్ చేసి తాను వెళ్లిపోతున్నానని చెప్పింది. తిరిగి సాయి ఫోన్ చేసి శిరిషారెడ్డిని సంప్రదించేందుకు ప్రయత్నించగా, ఫోన్ స్విచ్ఛాఫ్ చేసింది.దీంతో శిరిషారెడ్డి బంధువులకు సాయి సమాచారం అందించా డు.బంధువులు గచ్చిబౌలి పోలీసులను ఆశ్రయించగా, పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కాగా విచారణలో శిరిషా రెడ్డికి కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులు ఉన్నట్లుగా తెలిసిందని పోలీసులు తెలిపారు.

# బిసిలబడ్జెట్‌ను 8వేల నుంచి 20వేల కోట్లకు పెంచాలి

**న-బిసి సేన రాష్ట్ర అధ్యక్షుడు బూరుగుపల్లి కృష్ణయాదవ్**



సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణయాదవ్ తదితరులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 12,ప్రభాతవార్త:** సంపద సృష్టిస్తున్న బిసికులాలకు బడ్జెట్ కేటాయింపుల్లో అరకొర నిధులు కేటాయించడం సామాజిక స్ఫూర్తికి విరుద్ధమని, మాది వాస్తవిక బడ్జెట్ అని చంకలు గుద్దుకుంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ,60శాతం జనాభాగల బిసిలకు కేవలం ఎనిమిది వేలకోట్లు కేటాయిస్తే సరిపోతుందా ఇదేనా ప్రజలు కోరుకుంటున్న మార్పుఅని బిసి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణయాదవ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈమేరకు సోమవారం విద్యానగర్‌లోని అంబేడ్కర్ భవన్‌లో ఏర్పాటఉ చేసిన మీడియా సమావేశంలో కృష్ణయాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో కామారెడ్డిలో జరిగిన బిసిడిక్లరేషన్ సభలో అధికారంలోకి వస్తే ఏటా వార్షిక బడ్జెట్‌లో బిసిల అభివృద్ధికి 20వేల కోట్లతో ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తామని చెప్పిన హామీ ఏమైందని ప్రశ్నించారు. కానీ అసెంబ్లీలో పెట్టిన బడ్జెట్‌లో కేవలం 8వేలకోట్లు కేటాంచి అవమానించిందన్నారు. మాట ఇచ్చిన ప్రకారమే 20వేలకోట్ల బడ్జెట్ కేటాయించాలని ప్రతినియోజకవరనగంలో కోటిరూపాయల నిధులతో పూలే భవన్ నిర్మించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం మాదిరిగానే హామీలతోనే బిసిలఓట్లు లాక్కోవాలని చూస్తే వచ్చే పార్లమెంట్ ఎన్నికలల్లో బిసిలు అధికార పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాయకులు చెన్నయ్య, వెంకటేష్ యాదవ్, బాలస్వామి, సెలేటి వెంకటేష్, గొడుగు నర్సింహులు, రాజ్ తదిరులుబ పాల్గొన్నారు.

# వాటర్‌బోర్డులో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీ విధానాన్ని రద్దు చేయాలి

**-హైదరాబాద్ వాటర్‌వర్క్స్ సీవరేజ్ బోర్డు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ సమావేశం**



ప్రసంగిస్తున్న హైదరాబాద్ వాటర్‌వర్క్స్ సీవరేజ్ బోర్డు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు పి.నారాయణ

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** హైదరాబాద్ మెట్రోవాటర్ సీవరేజ్ బోర్డులో కాంట్రాక్, ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి నేరుగా బోర్డు నుంచి వేతనాలు ఇప్పించాలని హైదరాబాద్ వాటర్‌వర్క్స్ సీవరేజ్ బోర్డు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ సమావేశం డిమాండ్ చేసింది. సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో హైదరాబాద్ వాటర్‌వర్క్స్ సీవరేజ్ బోర్డు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ సమావేశం అధ్యక్షుడు పి.నారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో పలు డిమాండ్లను ఆమోదించారు. బోర్డులో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతి నెల 5లోపు వేతనాలు చెల్లించాలని, మీటర్ రీడర్స్‌కు సింగిల్ ఏజెన్సీ ద్వారా వేతనాలు ఇవ్వడంతో పాటు జీవో 60 ప్రకారం కేటగిర-2 ప్రకారం రూ.19,500 వేతనాలివ్వాలని, కార్మికులందరికి రూ.20లక్షల ప్రమాద బీమా కల్పించాలని, జీవో 14,60 అమలు ప్రక్రియ సందర్భంగా మిగిలిపోయిన 1376 మంది కార్మికులకు కేటగిరి 1, కేటగిరి-2లో చేర్చాలని, కాని కేటగిరి-1లో చేర్చడం ద్వారా ఒకే పనిచేసే ఆ కార్మికులకు తోటి కార్మికులకన్నా తక్కువ వేతనాలు పొందుతున్నారని, సరిచేసి న్యాయం చేయాలని సమావేశం కోరింది. కార్మికులు ఏదైనా కారణాలతో, సహజ మరణం పొందితే వారి కుటుంబానికి రూ.10లక్షల పరిహారం ఇవ్వాలని, కార్మికులకు అన్నిరకాల సెలవులు అమలు చేయాలని, ఓటీ విధానాన్ని అమలు చేయడంతో పాటు డీపీఓ-డిఈఓ ఉద్యోగులకు వేతనాలఉ పెంచాలని డిమాండ్ చేసింది. 2023 ఏప్రిల్,మే, జూన్, జూలై నెలల పెరిగిన వీడీఏ బకాయిలు ఏజెన్సీల ద్వారా ఇప్పించాలని, సుమతీ ఏజెన్సీ గత 2021 సెప్టెంబరు, అక్టోబరు రెండు నెలల పిఎఫ్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే చెల్లించాలని కోరింది. ఈ సమావేశంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజరత్నం, సంతోష్‌కుమార్, బి.కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఛలో నల్లగొండ సభకు లక్షలాదిగా తరలివెళ్లి విజయవంతం చేద్దాం : ఎమ్మెల్యే గాంధీ

**కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**

ఛలో నల్లగొండ సభకు లక్షలాదిగా తరలివెళ్ళి విజయవంతం చేయాలని శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ పిలుపునిచ్చారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్పొరేటర్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యర్తలు, వార్డు మెంబర్లు, ఏరియా కమిటీ ప్రతినిధులు, ఉద్యమకారులు, బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. కృష్ణా బేసిన్ ప్రాజెక్టులను కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డ్ కేంద్ర ప్రభుత్వానికి అప్పగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక వైఖరిని ఖండిస్తున్నామన్నారు. కేంద్రం నుంచి తెలంగాణ సాగునీటి హక్కులను కాపాడుకునేందుకు తెలంగాణ సాధకుడు,మాజీముఖ్యమంత్రి కెసి ఆర్ ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు నల్లగొండలో జరిగే పోరు సభను విజ యవంతం చేయగలరని గాంధీ కోరారు. తెలం గాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ఈగర్జనకు లక్షలాదిగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.

## స్వయం శక్తితో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



పర్వత్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో మహిళా గ్రూపులతో జరిగిన సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్ సబీహాగౌసుద్దీన్.

**యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** స్వయం శక్తితో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతైనా ఉందని అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని పర్వత్‌నగర్ మినీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మహిళ గ్రూపుల సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఉపాధి పొందే దిశగా గత మూడు నెలల క్రితమే కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని స్థానిక శాసన సభ్యులు మాదవరం కృష్ణారావు ఏర్పాటు చేశారని శిక్షణ పూర్తి చేసుకున్న వారందరికి సర్టిఫికెట్లను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో పర్వత్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాహెద్ షరీఫ్, శ్రీనివాస్ యాదవ్, కొండయ్య, మోయిస్,మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ, ముత్యాల దుర్గ, రేవతి, లక్ష్మీ, మనెమ్మ, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE AT : HYDERABAD O.S.NO. 5021 OF 2022**

Between :
B.Srinivasa Rao ...Plaintiff
And
Mrs. Hafeeza Begum and Md.Jaffer ...Defendants

To,
Md.Jaffer S/o Md.Ali, Aged about 58 years, Occ: Business, R/o. Plot No.69, Sadath Colony, Errakunta, Kandukur, Pahadi Sheriff, R.R.District-501359.

You are hereby directed to appear in this court in person or by a pleader duly instriucted and able to answer all meterial questions relating to the suit or who shall be accompl anied by some person able to answer all such questions on the 27th Day of February 2024 at 10.30 '0' Clock in the forenoon to answer the claim and further you are hereby directed to appear on the day fixed by the Hon'ble Court, and file written statement of your defense and to produce on the said day all documents in your possession or power upon which you base your defense, or else the suit will be taken up in your absence by setting you ex-parte.

**Sd/- Dr. Ajay Kumar Nerella**
**Advocate**
H.No.12-13-1141, Street No.11, Tarnaka, Secunderabad-500017.
**Mob: 9493402213.**

## బిసియువజన సంఘం జాతీయ అధ్యక్షుడిగా శ్యామ్ కురుమ



శ్యాంకురుమను అభినందిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 12,ప్రభాతవార్త:** బిసియువజన సంగం జాతీయ అధ్యక్షుడిగా హైదరాబాద్ మలక్‌పేట్‌కు చెందిన కనకాల శ్యాంకుర్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ప్రకటించారు. ఈమేరకు ఇటీవల ఢిల్లీలో జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశంలో జాతీయ అధ్యక్షుని ఎన్నుకున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బిసి ఉద్యమంలో అత్యంత క్రియాశీలకంగా పనిచేస్తూ, బిసివిద్యార్థి యువజన సమస్యలపై గత 15సంవత్సరాలుగా పనిచేస్తున్న శ్యామ్‌ను గుర్తించి జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించినట్లు శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన శ్యామ్‌కురుమ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో భాగంగా త్వరలోనే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో పర్యటించి బిసియువజన సంఘం నిర్మాణాన్ని పటిష్టం చేస్తూ, ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా విస్తరింప చేయడానికి తనవంతు కృషి చేస్తాని తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## ఓ.యూలో రక్తదాన శిబిరం



రక్త దాన శిభిరంలో డా.లోకేష్ యాదవ్

**తార్నాక, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** టీపీసీసీ అధికార ప్రతినిధి,ఒ.యూ జేఏసీ రాష్ట్ర నాయకులు డా.లోకేష్ యాదవ్ ఆధ్వర్యంలో తలసేమియా, రక్తహీనతతో బాదపడుతున్న వారి కోసం సోమవారం ఉస్మానియూ యూనివర్సీటీలో మెగా రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేశారు.విద్యార్థులు, నిరుద్యోగులు, కాంగ్రెస్ అభిమానులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి డాక్టర్స్‌టీం రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా డా.లోకేష్ యాదవ్ మాట్లాడుతూ రక్తదానం మహాదానం అన్నారు. కాంగ్రెస్‌ది ప్రజాప్రభుత్వమని తాను ప్రజలకు,నిరుద్యోగులకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటానని చెప్పారు.అనంతరం పలువురు విద్యార్థులు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా పార్టీని నమ్ముకొని పార్టీ విదానాలను అమలు పరుస్తున్న లోకేష్ యాదవ్ కు తగిన గుర్తింపు నివ్వాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి భట్టివిక్రమార్క లు లోకేష్‌కు ఎమ్మెల్సీ లేదా రాజ్యసభ సభ్యుడుగా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు వికాస్, శ్రీనివాస్ యాదవ్, రామచంద్ర యాదవ్, లెనిన్, శ్రావణ్, వినోద్, హనోహార్, శంకర్ యాదవ్, అనిల్ గౌడ్ తధితరులు పాల్గొన్నారు.

## కనువిందుగా ఆడమ్స్ విద్యార్థుల సంస్కృతి ఉత్సవ్



చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనల్లో ఒక దృశ్యం

**రవీంద్రభారతి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** చిన్నారి విద్యార్థులు తాము చదువులోనే కాదు ఆట పాట శాస్త్రీయ సాంస్కృతిక కళల్లో కూడా తమకుతామే సాటని నిరూపించుకున్నారు. రవీంద్రభారతి ప్రధాన మందిరంలో సెయింట్ ఆడమ్స్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు పాఠశాల డైరెక్టర్ ప్రిన్సిపల్ భాష్యం శ్రవణ్‌కుమార్ పర్యవేక్షణలో ఉదయం నుండి సాయంత్రం వరకు సంస్కృతి ఉత్సవ్ పేరిట అంగరంగ వైభవంగా వివిధ కళాప్రదర్శనలతో కనులవిందు కావించారు. ఈ ఉత్సవ్‌లో చిన్నారులు చక్కటి సందేశాత్మక, సాంస్కృతిక అంశాలను అద్భుతంగా ప్రదర్శించి ఎంతగానో అబ్బురపరిచారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా విద్యార్థుల కళాంశాల ప్రదర్శన ఆహుతులను కట్టిపడేసాయి. అన్నింటికిమించి పలువురు చిన్నారులు జై శ్రీరామ్, జైజై శ్రీరామ్ అంటూ భక్తిరసం ఉట్టిపడేలా ఆలపించిన భక్తి భజన కీర్తనలు ప్రేక్షకులను, విద్యార్థుల తల్లిదండ్రులను ఆధ్యాత్మికలోకంలో విహరింపజేశాయి. వందలాదిమంది పాల్గొన్న ఈ సంస్కృతి ఉత్సవ్ అనంతరం ప్రదర్శనల్లో పాల్గొన్న విద్యార్థులను ఎంతగానో అభినందించి జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను అందజేశారు.

# ఐఎన్‌టియుసి నేత అంబటికి డాక్టరేట్ ప్రదానం

**సైఫాబాద్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** కార్మిక వర్గం ప్రాథమిక హక్కులు, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేసి, అపదలో ఉన్న పేదలను అదుకుంటున్న ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు అంబటి కృష్ణమూర్తికి డే స్ప్రింగ్ ఇంటర్‌నేషనల్ యూనివర్సిటి డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. సోమవారం నాడిక్కిడ జరిగిన స్నాతకోత్సవంలో కార్మికుల సమస్యల పరిష్కారం, పేదల జీవితాలను మెరుగుపరిచే కార్యక్రమాలపై ఆనేక ఉద్యమాలు చేపట్టిన వ్యక్తిగా ఉన్న అంబటి కృష్ణమూర్తి సేవలను గుర్తించి డాక్టరేట్‌ను ప్రదానం చేశామని అమెరికాలోని డే స్ప్రింగ్ ఇంటర్‌నేషనల్ యూనివర్సిటి అధికారులు తెలిపారు. డాక్టరేట్‌ను అందుకున్న కృష్ణమూర్తి మాట్లాడుతూ భారతదేశంలో తన సేవలను గుర్తించి అమెరికన్ డేస్ప్రింగ్ క్రిస్టియన్ యూనివర్సిటి హైదరాబాద్‌లో తనకు డాక్టరేట్‌ను ప్రదానం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. క్షేత్ర స్థాయి నుంచి పేదల కష్టాలు తెలుసుకున్న తాను దేశవ్యాప్తంగా పేదరికం నిర్మూలన కోసం కార్మికుల హక్కుల కోసం ఆనేక ఉద్యమాలను నిర్వహించడం జరిగిందని వివరించారు. ఈ డాక్టరేట్‌తో తనపై ఇంకా బాధ్యతలు పెరిగాయని కార్మికులకు, పేదలకు మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం భారత ఉపాధ్యక్షుడు కందికట్ల కృపానందం, డైరెక్టర్ దేవరాజ్‌జాన్, కార్మికనేత గోల్లపల్లి దయానందరావు తదితరులు

# విశాలమైన హృదయం గల మహోన్నత వ్యక్తి కెవి.రమణాచారి



డాక్టర్ కెవి.రమణాచారి దంపతులను సత్కరిస్తున్న విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శేషశయనారెడ్డి.చిత్రంలో గుదిబండి వెంకటరెడ్డి తదితరులు

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** విశ్రాంత ఐఏఎస్ అధికారి కెవి.రమణాచారి విశాలమైన హృదయం గల మహోన్నత వ్యక్తి అని విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శేషశయనారెడ్డి అన్నారు. సోమవారం రాత్రి జీవిఆర్ కల్చరల్ ఫౌండేషన్ అధినేత గుదిబండి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి.రమణాచారి 73వ జన్మదినోత్సవం సందర్భంగా హస్యానందం ఆధ్వర్యంలో గుదిబండి వెంకటరెడ్డి ప్రచురించిన ఎయిటీత్రి ఫన్ టూన్స్' కార్టూన్ పోటీల సంకలనం ఆవిష్కరణ, డాక్టర్ కెవి.రమణాచారికి అంకితోత్సవ సభ, కార్టూన్ పోటీల విజేతలకు నగదు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం సామాజికవేత్త డాక్టర్ చిల్లా రాజశేఖరరెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో హాస్యానందం సంపాదకులు పి.రాము, రచయిత్రి డాక్టర్ లక్కరాజు నిర్మల, యువకళావాహిని అధ్యక్షుడు లంక లక్ష్మినారాయణ, శ్రీవేదధార్మిక సంస్థ అధ్యక్షుడు కొండపాక కృష్ణమాచార్యులు, కవి, రచయిత పెద్దూరి వెంకటదాసు, ఫౌండేషన్ ప్రధానకార్యదర్శి వి.వి.రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. తొలుత శిరీష తన శిష్యులు నివేదిత, కిరణ్మయి నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన అందరిని అలరించింది.

## అసుపత్రిలో చికిత్స పొందుతూ ఖైదీ మృతి

**సైదాబాద్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** చంచల్‌గూడ జైలు యుటి ఖైదీ అసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక గుడిలో జరిగిన దొంగతనం కేసులో కిస్మత్‌పూర్‌కు చెందిన ముదావత్ రాజు (36)తో పాటు శ్రీను నిందితులుగా ఉన్నారు. వారెంట్ ఉండడంతో రాజును పోలీసులు అదుపులోకి తీసుకుని ఈ నెల 6వ తేదీన చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా అదివారం అర్ధరాత్రి రాజు బిపి, పెరాలిసిస్ లక్షణాలతో అనారోగ్యానికి గురికావడంతో జైలు అధికారులు వెంటనే రాజును చికిత్స నిమిత్తం ఉస్మానియా అసుపత్రికి తరలించారు. అసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారు ఝామున 5.50 గంటల సమయంలో రాజు మృతి చెందాడు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**గచ్చిబౌలి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

రోడ్డు ప్రమాదంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గచ్చిబౌలి ఐటి కారిడార్ పరిధిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్(ఐఎస్‌బి) ముందు శనివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో గుర్తు తెలియని వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు సంఘటనా స్థలికి చేరుకొని క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం కొండాపూర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో మృతిచెందాడు. మృతుడి వద్ద లభించిన బస్‌పాస్ ఆధారంగా మృతుడి పేరు వంశీక్రిష్ణగా గుర్తించారు. 32 సంవత్సరాల వయస్సు ఉంటుందని, మృతుడు లేబర్ అయ్యి ఉంటాడని పోలీసులు తెలిపారు.మృతుడి చిరునామా కోసం గాలింపు చేపట్టినా ఫలితం లేకపోయింది. ఈమేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రిలో ఉంచిన పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.



బేగంపేట టూరిజం ప్లాజాలో జస్టిస్ ఇ.వి వేణు గోపాల్ నుండి విశ్వగురు ఎక్సలెన్సు అవార్డు అందుకున్న మోమిడి రామకృష్ణ

## డివైడర్‌కు ఢీకొని యువకుడి మృతి

**నాచారం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** వేగంగా బైక్ నడుపుతూ డివైడర్‌ను ఢీకొనడంతో యువకుడు మృతి చెందిన సంఘటన నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.ఎస్సై గంగాధర్ రెడ్డి కథనం ప్రకారం. మల్లాపూర్ జనప్రియ అపార్ట్‌మెంట్‌లో నివాసముండే ఎండి. సోఫియాన (18) మొబైల్ షాప్‌లో పనిచేస్తున్నా డు. ఇదిలా ఉండగా సోమవారం ఉదయం తన బైక్‌పై ఎన్ఎఫ్‌సి నుంచి మల్లాపూర్ వస్తున్నాడు. బైక్‌ను వేగంగా నడుపుతూ మరో బైక్‌ను ఢీకొట్టి డివైడర్‌ను ఢీకొట్టాడు.తలకు హెల్‌మెట్ లేక పోవడంతో తలపగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో విషయం తెలుసు కున్న పోలీసులు మృతుడి కుటుంబసభ్యులకు సమాచా రం అందించి మృత దేహాన్ని గాంధీకి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి

**పేట్ బషీరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**

ముందు వెళ్తున్న ద్విచక్రవాహనాన్ని వెనకాల నుండి అతివేగంగా దూసుకొచ్చిన కామారెడ్డి ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు ఢీ కొట్టిన సంఘటనలో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం జనగామ ప్రాంతానికి చెందిన ఎ.ఉప్పలస్వామి (46) తన కొడుకు ఎ.అరవింద్ మేడ్చల్ మైసమ్మగూడ మల్లారెడ్డి విద్యా సంస్థలో బీ.టెక్ చదువుతున్నాడు. సోమవారం ఉప్పస్వామి జనగామ నుండి తన కొడుకు అరవింద్‌ను చూసేందుకు నగరానికి వచ్చాడు. అయితే మార్గమధ్యలో సికింద్రాబాద్ వారాసిగూడ ప్రాంతంలో తన బంధువు సాయితో కలిసి ద్విచక్రవాహనంపై మైసమ్మగూడకు వచ్చాడు. కొడుకును చూసిన అనంత రం తిరుగు ప్రయాణంలో కొంపల్లిలోని జుడియో సెంటర్ వద్ద కామారెడ్డి డిపోకు చెందిన మేడ్చల్ నుండి సుచిత్ర వైపుకు అతివేగంతో దూసుకొచ్చి ముందు వెళ్తున్న ఉప్పలస్వామి ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. ఈ సంఘటనలో ఉప్పలస్వామి రోడ్డుపై పడడంతో బస్సు వెనకాల టైర్ల కింద పడి అక్కడికక్కడే మృతి చెందగా సాయికి స్వల్పగాయాలయ్యాయి. కాగా ఆర్టీసీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL CHIEF JUDGE:C.C.C., AT HYDERABAD**
**O.S. No. 25 OF 2024**

**BETWEEN:**
**Smt. Polareddy Sushma Reddy** & two others ...Plaintiffs
**AND**
**The Tahsildar,** Khairtabad, Hyderabad & Another ...Defendants
To,
**All Concerned ...Defendant No.2**

**NOTICE TO WHOMSOEVER IT MAY CONCERNED**

Please take notice that all the persons whomsoever it may concerned that the Plaintiffs filed the above suit for Delcaration of Plaintiffs as legal heirs of deceased Late. Polareddy Rama Krishna Reddy, and all the concerned persons if anybody having any objection, interest or claims to be raised before the court are hereby informed through this notice to appear before the Hon'ble III Additional Chief Judge, CCC At:Hyderabad either personally or through Advocate on **01-03-2024** at 10:30 a.m., failing which the Hon'ble Court shall proceed further as per the law.

**SCHEDULE OF PROPERTY - A:** All that the suit schedule property situated at the suit schedule property situated at the suit schedule property admeasuring 200 Sq. yrds. situated at Plot No. 26 of plan and Municipal H.No. 8-3-430/1/26, Yellareddyguda,Srinagar Colony, Khairtabad, Hyderabad 500 073 and bounded by: **North**: Plot No. 27, **South** : Plot No. 25, **East** : Neighbors house, **West** : 40' Wide Road;

**SCHEDULE OF PROPERTY - B:** All that the agricultural land situated at Gundram Palle Village, Chityal Mandal, Nalgonda Dist. in Sy. No. 577A to an extent of Ac.0.13 Guntas, and bounded by: **Boundaries for Entire Land: North** :Polareddy Ramana Reddy: **South** : Cheruku Narayana, **East** : Cheruku Narayana: **West**: Polareddy Mahender Reddy

**SCHEDULE OF PROPERTY - C:** All that the agricultural land situated at Gundram Palle Village, Chityal Mandal, Nalgonda Dist. in Sy. No. 584RU to an extent of 0.0450 Guntas and bounded by: **Boundaries for Entire Land: North** : Highway Service Road, **South** : Polareddy Sudhakar Reddy (Agri Land) **East**: Polareddy Ramana Reddy (Agri Land), **West** : Village Naksha Road (Agri Land)

**SCHEDULE OF PROPERTY - D:** All that the agricultural land situated at Gundram Palle Village, Chityal Mandal, Nalgonda Dist. in Sy. No. 585U2 to an extent of 0.0950 Guntas and bounded by: **Boundaries for Entire Land: North** :House of Cheruku Sataiah; **South** : Polareddy Sudhakar Reddy, **East**: Polareddy Ramana Reddy; **West:** Polareddy Kamalakar Reddy

**SCHEDULE OF PROPERTY - E:** All that the agricultural land situated at Gundram Palle Village, Chityal Mandal, Nalgonda Dist. in Sy. No. 587/A to an extent of Ac.0.05 Guntas and bounded by: **Boundaries for Entire Land: North** :Polareddy Ramana Reddy; South : Polareddy Sudhakar Reddy, **East**: Polareddy Sujatha; **West**: Polareddy Kamalakar Reddy

**SCHEDULE OF PROPERTY - F:** All that the agricultural land situated at Gundram Palle Village, Chityal Mandal, Nalgonda Dist. in Sy. No. 589/A to an extent of Ac.0.06 Guntas and bounded by: **Boundaries for Entire Land: North** :Polareddy Ramana Reddy; **South** : Polareddy Sudhakar Reddy, **East**: Polareddy Sujatha; **West**: Polareddy Kamalakar Reddy

**SCHEDULE OF PROPERTY - G:** All that the agricultural land situated at Gundram Palle Village, Chityal Mandal, Nalgonda Dist. in Sy. No. 590/A to an extent of 0.12 Guntas and bounded by: **Boundaries for Entire Land: North**:Polareddy Ramana Reddy; **South** : Polareddy Sudhakar Reddy, **East**: Polareddy Sujatha; **West**: Polareddy Kamalakar Reddy

**SCHEDULE OF PROPERTY - H:** All that the agricultural land situated at Gundram Palle Village, Chityal Mandal, Nalgonda Dist. in Sy. No. 591/A to an extent of 0.08 Guntas and bounded by: **Boundaries for Entire Land: North**:Polareddy Ramana Reddy; **South** : Polareddy Sudhakar Reddy, **East**:Polareddy Sujatha; **West**: Polareddy Kamalakar Reddy

**SCHEDULE OF PROPERTY - I :** All that the agricultural land situated at Gundram Palle Village, Chityal Mandal, Nalgonda Dist. in Sy. No. 600A to an extent of 0.02 Guntasand bounded by: **Boundaries for Entire Land: North**:Polareddy Ramana Reddy; **South** :Polareddy Sudhakar Reddy, **East**:Polareddy Sujatha; **West**: Polareddy Kamalakar Reddy

**SCHEDULE OF PROPERTY - J:** All that the agricultural land situated at Gundram Palle Village, Chityal Mandal, Nalgonda Dist. in Sy. No. 601A to an extent of 0.06 Guntas and bounded by: **Boundaries for Entire Land: North**:Polareddy Ramana Reddy; **South**: Polareddy Sudhakar Reddy, **East**: Polareddy Sujatha; **West**: Polareddy Kamalakar Reddy

**SCHEDULE OF PROPERTY - K:** All that the agricultural land situated at Gundram Palle Village, Chityal Mandal, Nalgonda Dist. in Sy. No. 606A to an extent of 0.1225 Guntas and bounded by: **Boundaries for Entire Land: North**:Polareddy Ramana Reddy; **South** : Polareddy Sudhakar Reddy, **East**:Polareddy Sujatha; **West**: Polareddy Kamalakar Reddy

**SCHEDULE OF PROPERTY - L:** All that the agricultural land situated at Gundram Palle Village, Chityal Mandal, Nalgonda Dist. in Sy. No. 608A to an extent of 1 Acer 14 Guntas and bounded by: **Boundaries for Entire Land: North**:Polareddy Sudhakar Reddy; **South** : 20' Vide Village Road, **East**: Polareddy Kamalakar Reddy; **West**: Polareddy Ramana Reddy

**SCHEDULE OF PROPERTY - M:** All that the agricultural land situated at Gundram Palle Village, Chityal Mandal, Nalgonda Dist. in Sy. No. 638LU to an extent of 0.09 Guntas and bounded by: **Boundaries for Entire Land: North**:Anumula Narsimha Chary House; **South** : Highway Service Road, **East**:Bathula Yelayya (House); **West**:20' Village Road

**(BY ORDER OF THE HON'BLE COURT)**
**V. ASHWINI KUMAR, T. NAGARJUNA**, Advocates
Warasiguda, Seethaphalmandi, Secunderabad:9849443409

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
GHMC

నిట్ నం. 38/EE-30/SDZ/GHMC/2023-24 తేది: 12-02-2024. 'ఇ'-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాంపై ప్రచురించబడినది. https://tender.eprocurement.gov.in లాగింగ్ అయి వివరాలు చూడవచ్చును. తేదీల వివరాలు ఈ క్రింది విధంగా: నిట్ నం: పైన పేర్కొన్నది. పనిపేరు (1) ప్రహరీగోడ- 1 పని (2) సికిందరాబాద్ క్లాక్‌టవర్ సంరక్షణ నిమిత్తం ఏర్పాటైన ప్రస్తుతం వున్న పాడైన ఇనువ గ్రిల్స్ మరియు పైప్‌లను పటిష్టపరచుట-1 పని. (3) CC/VDCC రోడ్ -4 పనులు. సబ్‌మెర్సిబుల్ పంప్ సెట్‌కు మరమ్మతులు-1 పని. అంచనా మొత్తం (లక్షలలో) 73.50. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ సమయం, బిడ్ దాఖలు ముగింపు తేదీ, సమయం: 13.02.2024 మ.2.00గం. 21.02.2024 మ.2.00గం. అధికారి పేరు చిరునామా: శ్రీ సుదర్శన్ సెల్ నం: EE, సర్కిల్-30, GHMC, సికిందరాబాద్, సెల్ నం: 9849906750/7331181426. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-30, బేగంపేట.

DIPR.No.10363-PP/CL/Advt/1/2023-24 తేది: 12.02.2024

## అంతరించి పోతున్న చేతి వృత్తుల వారికి చేయూత : కలెక్టర్ గౌతమ్




సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ గౌతమ్, ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి, అధికారులు

**మల్కాజిగిరి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** మేడ్చల్ జిల్లా ఎక్కువ శాతం పట్టణీకరణ జిల్లా కావడంతో విద్యా రుణాలు అధికంగా ఇస్తే యువతకు తోడ్పాటవుతుందని, లక్ష్యాలకు అనుగుణంగా బ్యాంకర్లు అర్హులైన లబ్దిదారులకు రుణాలు అందించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన జిల్లాలోని బ్యాంకర్లు,సంబంధిత అధికారులతో డీసీసీ, డీఎల్ఆర్సీ సమావేశానికి మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ 18 రకాల చేతి వృత్తుల వారికీ పి ఎం విశ్వకర్మ స్కీం ద్వారా ఆర్థిక సహాయం అందించడం ద్వారా అంతరించిపోతున్న హస్త కళలకు జీవం పోసినట్టు అవుతుందన్నారు. ఈ స్కీం కోసం దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు ఆధార్, రేషన్ కార్డులు జత చేసి గ్రామపంచాయతీలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వాటిని జిల్లా స్థాయి లో దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి రాష్ట్ర స్థాయి లో గుర్తింపు కార్డు అందజేయడం జరుగుతుందన్నారు. గుర్తింపుకార్డు పొందిన వారికీ అవసరమైన ఉపకరణాలు పిఎం విశ్వకర్మ స్కీం ద్వారా మొదటి విడతగా 50 వేలు అందజేస్తారు, తదుపరి అవసరమైన మేరకు లక్ష నుండి రెండు లక్షల వరకు ఋణం ఇవ్వడం జరుగుతుందన్నారు. చిరు వ్యాపారులు తమ వ్యాపారాలను విస్తరించుకోవడానికి అవగాహన కలిగిస్తూ విరివిగా రుణాలు అందించాలని, ప్రభుత్వశాఖల అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు నిర్ణిత గడువులోగా రుణాలు మంజూరు చేయాలనీ అన్నారు. ఈ సమావేశంలో కెనరా బ్యాంకు డిజిఎం సంజయ్‌కుమార్, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసులు, ఆర్బీఐ ఎల్‌డిఓ గోమతి, నాబార్డ్ అధికారి రమేష్, జిఎండిఐసి రవీందర్, జిల్లా వ్యవసాయాధికారిణి మేరీ రేఖ, జిల్లా ఉద్యాన వనశాఖ అధికారి, ఆయా బ్యాంకుల మేనేజర్లు, డీఆర్డీవో పద్మజ రాణి, మెప్మా, ఎస్సీ కార్పొరేషన్, డీఐసీ, కేవీఐసీ, ఆర్బీఐ, నాబార్డుతో పాటు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** మీర్‌పేట్ కార్పొరేషన్ జిల్లెలగూడ దీన్‌దయాళ్‌నగర్ ఆర్‌సిఐ రోడ్డులోనున్న సబితా ఇంద్రారెడ్డి క్యాంపు కార్యాలయంపక్కన నిర్మాణంలో ఉన్న శ్రీశ్రీశ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయం వద్ద వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం ఘనంగా జరిగింది. ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ తేరేటిపల్లి శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో జరిగిన అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ఆర్యవైశ్య కుటుంబాలు భక్తిశ్రద్ధలతో హోమం, అభిషేకం తదితర పూజా క్రతువులతోపాటు మహిళలు కుంకుమార్చన పూజలు చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ జరిపారు.కార్యక్రమాల్లో కమిటీ అధ్యక్షుడు పచ్చిపులుసు శ్రీరామచంద్రమూర్తి, కార్యదర్శి ఇరువెంటి సురేష్ గుప్త, కోశాధికారి గంధె వెంకటేశ్వర్లు, బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నాళ్ళ శ్రీనివాస్‌గుప్త, మీర్‌పేట్ అధ్యక్షుడు విట్టా శ్రీనివాస్, పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలని గురుకుల ఉపాధ్యాయుల నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న గురుకుల ఉపాధ్యాయులు

**సైదాబాద్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** నూతన నియామకాలకంటే ముందే బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలని డిమాండ్ చేస్తూ గురుకుల జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్రంలోని అన్ని గురుకులాల ఉపాధ్యాయులు సోమవారం నల్ల బ్యాడ్జిలు ధరించి విధులకు హాజరయ్యారు. భోజన విరామ సమయంలో పాఠశాలలు, కళాశాలలముందు తమ నిరసనను వ్యక్తం చేశారు. నూతన నియామకాలు చేపట్టడానికి ముందే ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయులకు బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలని, జిఓ 317 సమ స్యను పరిష్కరించాలని, అన్ని గురుకులాలను ఒకే యాజమాన్యం కిందకు తేవాలని, అన్ని ప్రభుత్వ జిఓలను గురుకులాల్లో నేరుగా అమలు చేయాలని, గురుకుల ఉపాధ్యాయులకు ప్యారిటీ స్కేల్‌ను అమలు చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థుల మెస్ ఛార్జిలు పెంచాలని, డైరెక్ట్ రిక్రూట్ మెంట్ ద్వారా నియామకం పొందిన వారికి పే, సర్వీస్ ప్రొటెక్షన్‌ను అమలు చేయాలని స్టాఫ్ అసోసియేషన్ 1124/86 సంఘం నాయకులు మధుకర్ కోరారు.

## బాలకృష్ణనగర్ కాలనీ అధ్యక్షునిగా స్వామి

**ఉప్పల్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** రామంతాపూర్ కెసిఆర్‌నగర్ బాలకృష్ణ నగర్ సంక్షేమ సంఘం కమిటిని ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల పర్యవేక్షకులు ఎండి.జహంగీర్, మహేశ్వర్‌రెడ్డి, జి.స్వామి, నాగరాజు, రాంచందర్, మజాహర్, సంతోష్, సర్వేజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో కాలనీ అధ్యక్ష పదవికి కొలిచెల్మ స్వామి, మసిముక్కుల సైదయ్య, ఎం.డి.నజీర్ అహ్మద్, పడిగెం నగేష్, రాసాల కాసీంగౌడ్ పోటీ పడ్డారు. హోరాహోరీగా జరిగిన ఈ ఎన్నికల్లో కొలిచెల్మ స్వామి 39 ఓట్లతో మెజార్టీతో విజయం సాధించారు. అనంతరం అధ్యక్షునిగా ఎన్నికైన స్వామిని పలువురు ఘనంగా సత్కరించారు. అనంతరం ఉప్పల్ సిఐ ఎలక్షన్‌రెడ్డి, ఎస్ఐ రమేష్, ఇతర అధికారులను కలిసి వినతి పత్రం సమర్పించారు. కాలనీలో మౌళిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## గృహజ్యోతి ధరఖాస్తు ప్రక్రియ పరిశీలన



దరఖాస్తు పరిశీలన సిబ్బందితో మాట్లాడుతున్న కార్పొరేటర్ పన్నాల

**నాచారం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కోసం ధరఖాస్తు చేసుకున్న వారి ఫాంలను మల్లాపూర్ డివిజన్ పరిధిలోని వార్డు కార్యాయంలో సిబ్బంది పరిశీలనా కార్యక్రమాన్ని చేపట్టారు.దరఖాస్తుల అనుసంధాన ప్రక్రియను కార్పొరేటర్ పన్నాల పరిశీలించారు. ఈ ప్రక్రియ సజావుగా జరిగేందుకు సిబ్బందితో చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఈ నెల 15 తేదీవరకు వార్డ్ కార్యాలయంలో కావలసిన పత్రాలను సమర్పించి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ పరిపాలనా అధికారి రాజు గౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా డివిజన్లలో అభివృద్ధి పనులు : మేయర్ పారిజాత



రోడ్డు పనులు పరిశీలించిన చిగిరింత పారిజాత, ఇబ్రాం శేఖర్‌లు

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని డివిజన్లలో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు జరిపిస్తున్నామని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్ స్వంత డివిజన్15లోని బాలాపూర్ ఆర్చిడ్ కాలనీలో జరుగుతున్న బిటి రోడ్డు నిర్మాణపు పనులను సోమవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి డివిజన్‌లో ప్రజలకు మౌళిక సదుపాయాలను కల్పించడానికి ప్రాధాన్యతనిచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకుడు అఫ్జల్, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

## వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : ఆర్టీఓ సుభాష్‌చంద్రారెడ్డి



రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న ఎంవిఐ రమేష్‌బాబు తదితరులు

**మలక్‌పేట,ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** వాహనదారులు రోడ్డు నియమ, నిబంధనలు పాటించాలని మలక్‌పేట రవాణా కార్యాలయం ఆర్టీఓ వెదిరె సుభాష్ చంద్రారెడ్డి పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని ట్రాన్స్‌పోర్ట్ విభాగం జెటిసి రమేష పర్యవేక్షణలో ఆర్టీఓ ఆధ్వర్యంలో మూసారాంబాగ్ ఆర్టీఏ కార్యాలయంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీఓ మాట్లాడుతూ జనవరి 15వ తేదీ నుండి ఫిబ్రవరి 14వ తేదీవరకు రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా పాఠశాలలతోపాటు, పలు ప్రాంతాల్లో అవగాహన కార్యాక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు. ద్విచక్రవాహదనారులు హెల్మెట్లు, కార్లు నడిపే వారు సీటు బెల్టులు పెట్టుకోవానలి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐలు రమేష్‌బాబు, నరేందర్‌పాల్, ఉమ, మున్ని, అరుణ, ఎఎంవిఐలు రజని, సైదా, ఎటలు విజయ్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, మదుకర్, సిబ్బంది చిరంజీవి, జైపాల్‌రెడ్డి, అరుణ్, మహేందర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరికుంటలో కార్పొరేటర్ పర్యటన



కుమ్మరికుంటలో పర్యటించి సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ గీతప్రవీణ్

**ఉప్పల్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** చిలుకానగర్ డివిజన్ కుమ్మరికుంటలో సోమవారం స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పలువురు అధికారులతో కలిసి పర్యటించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ చిలుకానగర్ కుమ్మరికుంటలో స్టామ్ వాటర్ డ్రైన్ ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. విద్యుత్ లోవొల్టేజీ సమస్య ఉందని, కొత్త ట్రాన్స్‌పార్మర్ ఏర్పాటు చేయాలని కోరారు. కాలనీలో చాలా విద్యుత్ స్థంభాలకు వీధి దీపాలు లేవని, అధికారులు స్పందించి వీధి దీపాలు వేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. అదేవిధంగా కాలనీలోని చాలా చోట్ల యువకులు గంజాయి సేవిస్తూ ఇబ్బందులు కలుగజేస్తున్నారని, పోలీస్ పెట్రోలింగ్ పెంచాలని కోరారు. వెంటనే స్థానిక పోలీసులతో మాట్లాడి గస్తీ ముమ్మరం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల కొండల్‌రెడ్డి, మహమూద్, కాలనీ అధ్యక్షులు సదానంద్‌చారి, పోకల రవి, కృష్ణ, నరసింహులు, సోమేష్, సుధాకర్, భూపతి, రాంరెడ్డి, శివకోటి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన : బద్ధం



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** గడ్డిఅన్నారం డివిజన్ గౌతమ్‌నగర్ కాలనీలో సిసి రోడ్డు పనులకు జిహెచ్‌ఎంసి ద్వారా మంజూరైన రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీవాసులకు ఇబ్బందులు లేకుండా కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించి వీలైనంత త్వరగా నిర్మాణ పనులను పూర్తి చేయాలని, సూచించారు. డివిజన్ పరిధిలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి అసిస్టెంట్ ఇంజనీర్ రూప, వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్ రావు, కాంట్రాక్టర్ కేశవ్, గౌతమ్‌నగర్ కాలనీ అధ్యక్షులు కళ్లెం మధుసూదన్‌రెడ్డి, కాలనీవాసులు వికాస్‌చారి తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ సైన్స్ డే పోటీల్లో సిల్వర్ డ్రాప్స్ పాఠశాల విద్యార్థులకు బహుమతులు

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** నేషనల్ సైన్స్‌డే సందర్భంగా ఉన్నత పాఠశాల విద్యారు ్థలకు హయత్‌నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పోటీల్లో మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని సిల్వర్ డ్రాప్స్ పాఠశాల విద్యార్థులకు బహుమతులు లభించాయి. కవితలు, పాటలు, ఉప న్యాస పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారు. ఆరోగ్యకర మైన అలవాట్లు అనే అంశంపై ఉపన్యసించిన పదవ తరగతి విద్యార్థికి బహుమతి లభించింది. ఈ నేపథ్యంలో ప్రతిభ చూపిన విద్యార్థులందరినీ పాఠశాల కరస్పాండెంట్ జె.శ్రీనివాసరావు అభినందించారు.

## ప్రజావాణిలో ఫిర్యాదుల స్వీకరణ : డిసి శ్రీనివాస్

**ఉప్పల్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉప్పల్ సర్కిల్‌లో పలువురు కాలనీ నేతల నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. డిసి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టౌన్‌ప్లానింగ్, ఇంజనీరింగ్, రెవెన్యూ తదితర విభాగాలకు చెందిన ఫిర్యాదులు వచ్చాయని, ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను తక్షణమే స్పందించి పరిష్కరిస్తున్నట్లు డిసి శ్రీనివాస్ తెలిపారు. ఉప్పల్ రాఘవేంద్రకాలనీలో అక్రమ నిర్మాణాల గురించి కాలనీ నేత రాము యాదవ్ ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి స్వామి, డిఇ నిఖిల్‌రెడ్డి, టౌన్‌ప్లానింగ్ అధికారి వెంకటరమణ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న డబ్బుల బ్యాగును తిరిగి అందించిన బాలాపూర్ పోలీసులు



బాలాపూర్ పోలీసులను అభినందిస్తున్న రాచకొండ సిపి సుధీర్‌బాబు

**నేరెడ్‌మెట్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** పోలీసులు చేసే విధులను గుర్తించి వారిని అభనందించినప్పుడే వారిలో నూతన ఉత్సాహం పెరుగుతుందని రాచకొండ పోలిస్ కమీషనర్ సుధీర్‌బాబు పేర్కొన్నారు. పంజాగుట్ట ప్రాంతానికి చెందిన సతీష్ తనసోదరి వివాహం నిమిత్తం మూడున్నర తులాల బంగారం, రూ. 50వేల నగదు, విలువైన పట్టుచీరలతో రాపిడో కార్ బుక్ చేసుకొని బాలాపూర్‌లోని బాల గార్డెన్‌కు వెళ్ళగా, తొందరలో వారు ప్రయాణిస్తున్న కారులో బంగారు, నగదుతోపాటు విలువైన చీరలను మరిచిపోయారు. దీంతో వెంటనే బాధితులు శివాజిచౌక్ పెట్రోల్‌బంకువద్ద పోలీస్ పెట్రోలింగ్ వాహనంలో ఉన్న హెడ్‌కానిస్టేబుల్ సురేందర్, హోంగార్డ్ రవీందర్‌లకు తెలిపారు. విషయం బాలాపూర్ ఇన్స్‌పెక్టర్‌కు తెలపడంతో వెంటనే మొబైల్ సిబ్బంది, బ్లూకోల్ట్ సిబ్బందిని అప్రమత్తపరిచి బంగారం, నగదు, చీరలతో ఉన్న వాహనాన్ని గుర్తించి బాధితులకు అందించడం జరిగిందన్నారు. సరైన సమయంలో స్పందించి అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి వెంటనే సదరు వాహనాన్ని పట్టుకున్న వారిని రాచకొండ పోలిస్ కమీషనర్ సుధీర్ బాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ స్టేషన్ ఇన్‌చార్జి వెంకట్‌రెడ్డి, సిబ్బంది సురేంద్రకుమార్, ప్రవీణ్‌లకు రివార్డును అందించారు.

## కృష్ణా జలాల బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ



బహిరంగసభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు

**ఉప్పల్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** కృష్ణా నది జలాలపై తెలంగాణ హక్కుల పరిరక్షణ కోసం నల్లగొండ జిల్లాలో జరిగే బహిరంగ సభ పోస్టర్‌ను సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు కార్పొరేటర్లతో కలిసి హబ్సిగూడలో బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డును కేంద్ర ప్రభుత్వానికి అప్పగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. జలాల విషయంలో కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, కృష్ణా జలాలపై బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. బహిరంగ సభకు భారీ ఎత్తున పార్టీ నేతలు, కార్యకర్తలు హజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రభుదాస్, దేవేందర్‌రెడ్డి, నేతలు బన్నాల ప్రవీణ్, గంధం నాగేశ్వర్‌రావు, సాయిజెన్ శేఖర్, జి.శ్రీనివాస్‌రెడ్డి పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

## వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలో బీజెపి నాయకుల ప్రచారం : ఓంప్రకాష్

**నేరెడ్‌మెట్, ఫిబ్రవరి12 ప్రభాతవార్త:** దేశ ప్రధాని నరేంద్ర మోదీ పేద ప్రజల కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వినాయక్ నగర్ బీజెపి డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్ పేర్కొన్నారు. సోమవారం డివిజన్ పరిధిలో వినాయక్‌నగర్ డివిజన్ బీజెపి కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి ఆదేశాల మేరకు ఛలో బస్తీ కార్యక్రమంలో పాల్గొని నరేంద్రమోదీ చేపట్టిన పథకాల గూర్చి వివరించారు. రానున్న ఎన్నికల్లో బీజెపి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇన్‌చార్జి గోపాల క్రిష్ణ, మౌలాలి డివిజన్ అధ్యక్షులు సాయిబాబా,ఉపాధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, నాయకులు సాల్వేరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలి : సిఐటియు



గ్రామీణ బంద్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

**తుర్కయంజాల్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** ఈనెల 16న జరిగే దేశవ్యాప్త గ్రామీణబంద్‌ను జయప్రదం చేయాలని తుర్కయంజాల్ మున్సిపల్ సీఐటీయూ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు డి.కిషన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు గడుస్తున్నా రైతాంగ, కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించలేదని, అంతే కాకుండా ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీని గాలికి వదిలేశారన్నారు. కేంద్ర బీజేపీ అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సత్యనారాయణ, ఎం జె ప్రకాష్ కారత్, కుంచం వెంకటకృష్ణ, చేతాల. జ్యోతిబస్, హనుమంత్‌రెడ్డి, హరీష్, గుండా బాలరాజ్, శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో ఐదు దరఖాస్తులు

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎల్బీనగర్ జోనల్ కార్యాలయంలో ఐదు దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1వరకు ఎల్బినగర్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. టౌన్‌ప్లానింగ్ విభాగానికి సంబంధించి రెండు, యుబిడికి సంబంధించి మూడు ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కార్యాలయంలోనే వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం : కార్పొరేటర్ భాగ్యలక్ష్మి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి తదితరులు

**మలక్‌పేట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాల గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ప్రతి ప్రాంతంలో నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగానే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు.శాలివాహననగర్‌లో కేంద్ర ప్రథకాల గురించి సింగిల్ విండో కౌంటర్స్‌ను ఏర్పాటుచేయగా ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులందరికీ కేంద్ర ప్రభుత్వ పథకాలు అందాలనే ఉద్దేశ్యంతో ప్రధాని మోడి ఈ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో సంరెడ్డి సురేందర్‌రెడ్డి, కొప్పుల దినేష్, యాదగిరి సురేందర్, రాంచందర్, సందీప్, సంతోష్, ఉమేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్‌తో పేదలకు లబ్ది : ఎమ్మెల్యే



బాధిత కుటుంబానికి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**సైదాబాద్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** సిఎం రిలీఫ్ ఫండ్‌తో ఎంతోమంది పేదలకు లబ్ది చేకూరుతుందని ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. లింగోజిగూడ డివిజన్ అల్తాఫ్‌నగర్‌కు చెందిన వెంకటేశ్వరరావు కాలేయానికి సంబంధించిన సమస్యతో బాధపడుతున్నాడు.ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న వెంకటేశ్వరరావు ఎమ్మెల్యేను కలిసి తమకు సహాయం చేయాల్సిందిగా కోరడంతో అయన వెంటనే స్పందించి సిఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేయించారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 1.50లక్షల ఎల్ఓసి చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా వెంకటేశ్వరరావుకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలు అధునాతన వైద్య సేవలు పొందడానికి సిఎం సహాయనిధి తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు, వెంకట్‌రెడ్డి, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో హింసకు తావు లేదు అచ్చంపేట మార్కెట్ చైర్మన్ అరుణపై దాడి అమానుషం : రాజుగుప్త

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** అచ్చంపేట మార్కెట్ చైర్మన్ అరుణపై రైతులు దాడి చేయడం అమానుషమని, ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదని సరూర్‌నగర్ ఆర్యవైశ్య సంఘం మీడియా కమిటీ చైర్మన్ శ్రీకాకోళ్ల రాజుగుప్తా అన్నారు. సోమవారం ఆర్కేపురంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్య వైశ్యులు మార్కెట్ చైర్మన్‌గా ఉండడం జీర్ణించుకోలేక కొందరు దాడులకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాజంలో అన్ని కులాలతో పాటు వైశ్యులకు కూడా రాజకీయాల్లో ఉండేందుకు హక్కు ఉందన్నారు. తుకాలలో మోసాల జరిగితే గీట్టు గిట్టుబాటు ధర లబినీచక పోతే చైర్మన్‌కు, సెక్రటరీకి ఫిర్యాదు చేయాలి కానీ ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడడం పాల్పడం సమంజసం కాదన్నారు. రైతులు ఆమెను కొట్టుకుంటూ తీసుకురావడం అమానుషమన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని, దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి వారిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థుల్లో అభ్యసన నైపుణ్యాభివృద్ధికి కృషి




క్రీడో అభ్యసనపై అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** విద్యార్థుల్లో అభ్యసనానికి సంబంధించి నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి లార్డ్స్ పాఠశాలలు కృషి చేస్తున్నాయని లార్డ్స్ విద్యా సంస్థల ఛైర్మన్ సిద్దాల బీరప్ప తెలిపారు. జిల్లెలగూడలోని లార్డ్స్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు సోమవారం క్రీడో కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడో ద్వారా విద్య నేర్చుకునే విద్యార్థులు భవిష్యత్తులో మంచి ప్రావీణ్యం గల పౌరులుగా తయారవుతారని పేర్కొన్నారు. క్రీడో అభ్యసనంపై విద్యార్థుల తల్లిదండ్రుల్లో మంచి స్పందన వస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్ శ్రీలత, డీన్ సతీష్‌కుమార్, ప్రధానోపాధ్యాయురాలు సరిత, క్రీడో ప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఛలో నల్గొండ సభను విజయవంతం చేయాలి : మురుకుంట్ల అరవిందశర్మ

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** జల హక్కులు కాపాడేందుకు 13వ తేదీ మంగళవారం నల్గొండలో నిర్వహించే భారీ బహిరంగ సభకు ప్రతి ఒక్కరు తరలిరావాలని మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ ప్రధానకార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ పిలుపునిచ్చారు. సోమవారం ఆర్కేపురంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పిలుపుమేరకు ఛలో నల్గొండ సభకు మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే,మాజీ మంత్రి పి.సబితాఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంస్థ నాయకులు, సబితమ్మ అభిమానులు పాల్గొనాలని కోరారు.

## ఘనంగా శ్రీ త్రివేణి పాఠశాల వార్షికోత్సవం




బహుమతులు అందజేస్తున్న పాఠశాల కరస్పాండెంట్ గోవర్ధన్‌రెడ్డి

**సైదాబాద్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** చంపాపేటలోని శ్రీ త్రివేణి పాఠశాల 36వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇదే పాఠశాలలో 25 సంవత్సరాల క్రితం చదువుకున్న పూర్వ విద్యార్థులు వార్షికోత్సవానికి అతిథులుగా హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖసాఫ్ట్‌వేర్ నిపుణుడు లింగిడి శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థుల అభిరుచుల మేరకు వారిని ప్రోత్సహిస్తే అయా రంగాల్లో రాణించగలుతారని అన్నారు. గత ఏడాది జిపిఏ 10/10 సాధించిన అయిదుగురు విద్యార్థులు శివాణి, నేహా, పూజిత, శరత్, యాకుబ్ అక్తర్‌లకు పాఠశాల కరస్పాండెంట్ గోవర్ధన్‌రెడ్డి, చైర్మన్ సురేందర్‌రెడ్డితో కలసి రూ.25 వేల చొప్పున నగదు బహుమతిని అందించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శారద తదితరులు పాల్గొన్నారు.

## చెరువు కట్ట భూమిని ఆక్రమించి జరుగుతున్న ఇంటి నిర్మాణాన్ని ఆపాలని కలెక్టర్‌కు వినతి

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** మీర్‌పేట్ కార్పొరేషన్ 28వ డివిజన్ టిఆర్ఎస్‌కాలనీలో స్థానిక పెద్ద చెరువు కట్ట భూమిని ఆక్రమించి జరుగుతున్న అక్రమ ఇంటి నిర్మాణాన్ని నిలుపుదల చేయించి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని డివిజన్ కార్పొరేటర్ జిల్లెల అరుణప్రభాకర్‌రెడ్డి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఒక వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీర్‌పేట్ పెద్ద చెరువుకు సంబంధించి ఇరిగేషన్ కట్ట దిగువన సుమారు వంద గజాల వరకు ప్రభుత్వ భూమిని చదును చేసిన కొందరు తమ స్థలంలో కలుపుకొని ఇంటి నిర్మాణం చేస్తున్నారని తెలిపారు. ఈ విషయమై మీర్‌పేట్ కార్పొరేషన్ కమీషనర్, టిపిఓలకు కాలనీవాసులు ఫిర్యాదు చేశారనీ దీంతో కార్పొరేషన్ నోటీసులు జారీ చేసిందని పేర్కొన్నారు. కట్ట కింద అక్రమించిన భూమి గుండా కృష్ణా ప్రాజెక్ట్ పైపులు వెళ్లినందున అవి పగిలే ప్రమాదం ఉందని కార్పొరేటర్ ఆందోళన వ్యక్తం చేశారు. నోటీసులను సైతం ఖాతరు చేయకుండా సంబంధిత వ్యక్తులు చేస్తున్న నిర్మాణాలను ఆపి తగిన చర్యలు తీసుకోవాలని ఆమె కలెక్టర్‌ను కోరారు.